వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 12 జూలై 2023


## మెరుగైన విద్యుత్తు సేవలు అందించాలి



దువ్వూరు, జులై 11, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలో విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ రమణ అన్నారు. మంగళవారం ఆయన పుల్లారెడ్డిపేటలోని విద్యుత్తు సబ్‌స్టేషన్, దువ్వూరులోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు దువ్వూరులో అంతరాయాలు అధికంగా ఉన్నాయని తెలపడంతో వీటిని మరమ్మతులు చేసి ఎటువంటి సమస్య లేకుండా చేస్తామన్నారు. నిరంతరం విద్యుత్తు అందించేందుకు తమ శాఖ కృషి చేస్తుందన్నారు. మండల కేంద్రమైన దువ్వూరులో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దువ్వూరు పరిధిలోని ట్రాన్స్‌పార్మర్లు విద్యుత్తు లైన్లు పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామిరెడ్డి, డీఈ శ్రీనివాసులురెడ్డి, సుబ్రమణ్యం, దువ్వూరు ఏఈ వీరారెడ్డి, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నితిన్‌గడ్కారి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

కేంద్ర రవాణాశాఖామంత్రి నితిన్ గడ్కారి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఎంఎస్.మురళి ఆదేశించారు. మంగళవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మదనపల్లెలో 13నజరిగే మంత్రి పర్యటనపై డివిజన్‌స్థాయి అధికారులతో ఆర్డీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మంత్రి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పోలీసులు కట్టుదిట్టంగా బందోబస్తు కల్పించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పక్కాగా ప్రోటోకాల్ విదులు నిర్వహించాలని కోరారు. శాఖల వారీగా కేటాయించిన నిధులను నిక్కచ్చిగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి కేశప్ప, కమీషనర్ కె.ప్రమీల, సబ్‌కలెక్టరేట్ కార్యాలయం ఏఓ శేషయ్య, ఎన్‌హెచ్, ఆర్అండ్‌బి, వైద్యశాఖ, వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నరక కూపంగా రహదారి

### పన్నులకు ముందు.. అభివృద్ధికి ఆమడ దూరం... - రెండు వార్డుల మధ్య దయనీయమైన రహదారి

### రోడ్డుపై కన్నెత్తి చూడని పాలకులు - అడవిలో కూడా ఇలాంటి రహదారి ఉండదు

### పట్టణ నడిబొడ్డున నరకయాతన రహదారి

బద్వేలు, జూలై 11 ప్రభాతవార్త :

కొండలు, అడవుల్లో కూడా ఉండని రహదారి పట్టణ నడిబొడ్డున ఉండడం చూస్తే దయనీయమైన పరిస్థితి. బద్వేలు మున్సిపాలిటీ గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 స్థాయికి మారి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పుకునే పాలకులకు ఈ రహదారి ఒక ప్రశ్నగా నిలిచిపోతుంది. రెండు వార్డులకు మధ్యలో ఈ రహదారి ఉండడం, రెండు వార్డుల నాయకులుగానీ, అధికారులుగానీ పట్టించుకోక పోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ద్విచక్ర వాహనం వెళ్ళాలన్నా, నడుచుకుంటూ వెళ్ళాలన్నా కష్టతరం. రోడ్డంతా పగిలిపోవడమే కాకుండా ఎక్కడపడితే అక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. మా వార్డులోకి నాయకులు వస్తే ఈసారి ఒప్పుకునేది లేదని ప్రజలే తిరగబడే పరిస్థితి ఉందంటే ఆ రహదారి ఎంత దయనీయంగా ఉందో మాటాల్లో చెప్పడం కంటే స్వయంగా వచ్చి చూస్తే బాగుంటుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 12, 13 వార్డుల మధ్యలో ఉన్న ఈ రహదారి గత ఐదేళ్లుగా రోడ్డు దెబ్బతిన్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వాలు మారినా మా రహదారి పరిస్థితి ఇంతే అని, పన్నులు కట్టించుకోవడంలో మాత్రం ముందుంటారని, అభివృద్ధి చేసే సమయానికి మాత్రం ఒకరి మీద ఒకరు మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు తప్ప రోడ్డు వేస్తామనే పరిస్థితి కనపడడం లేదు. రూ.130 కోట్లు నిధులు రోడ్లకు కేటాయించినప్పటికీ ఇప్పటికి రూ.35 కోట్లతో రోడ్ల పనులు చేపట్టినా ఇక్కడ మాత్రం రోడ్డు వేయలేదు. అంతే కాకుండా నివాసాలు లేని ప్రాంతాల్లో, పొలాల్లో రోడ్లు వేశారని, నిత్యం వందలాది మంది తిరిగే ఈ రహదారిని పట్టించుకోక పోవడం దయనీయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క పాలకులు, మరో పక్క అధికారులు మా రోడ్డుపై ఇంత నిర్లక్ష్యం చూపడమేగాక వివపక్షత చూపుతున్నారని మండి పడుతున్నారు. మేము సమాజంలో ఉన్నామా? లేక అడవుల్లో ఉన్నా మా? ఇంతటి పరిస్థితి మరెక్కడా ఉండదని, కొన్నేళ్లుగా రోడ్డు దయనీయంగా ఉంటే ఒక్కరు కూడా పట్టించుకోక పోవడం దురదృష్టకరం. ఓట్ల సమయంలో మాత్రం అనేక మాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటారు, ఓట్లు వేశాక గెలుపు ఓటములు సర్వ సాధారణం. కానీ ఇక్కడ మాత్రం వ్యత్యాసాన్ని చూపుతూ రోడ్డు వేయకపోవడం దురదృష్టకరం. ఈ రోడ్డు శివా నగర్, ఫాతిమా నగర్ రెండు వార్డులకు మధ్యలో ఉండడమే కాకుండా నిత్యం ద్విచక్ర వాహనాలు తిరుగుతూ వర్షా కాలంలో అనేక మార్లు జారిపడిన సంఘటనలు ఉండి ప్రమాదాలకు గురైనప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మాకు రోడ్డు కల్పించాలని ఆయా వార్డుల ప్రజలు వేడుకుంటున్నారు.



దయనీయమైన రహదారి. ఈ రోడ్డున నడవాలంటేనే నరకయాతన పడుతున్న ప్రజలు.

**ఓట్లు వేయించుకుంటారు.... రోడ్డు వేయరు:**

ఎన్నికల సమయంలో మాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటారు కానీ రోడ్డు వేయమంటే మాత్రం మాయ మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు. మేము పన్నులు కట్టడం లేదా? లేక మున్సిపాలిటీలోకి రామా? ఎందుకు మా వార్డుపై ఇంత వివక్షత? ఒక సారి ఓటు వేస్తే ఏవైనా చేస్తామని చెబుతారు, అవసరానికి వచ్చే సమయానికి పట్టించుకోరు. పన్నులు రాబట్టడంలో అధికారులు ముక్కు పిండి రాబడుతారు, రోడ్డు వేయమంటే మాత్రం గత ఐదేళ్లుగా మాటలు చెబుతున్నారు.



\- మంచా నాగార్జున, శివా నగర్, బద్వేలు.

# సైకోను సాగనంపాలి

### చంద్రన్నతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

### రాయచోటిలో పసుపు దళంతో కదిలిన చైతన్య రథం





రాయచోటి, జూలై 11, ప్రభాతవార్త :

రాష్ట్రాన్ని పాలించే సైకోను సాగనంపాలని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా మంగళవారం రాయచోటి పట్టణం చెన్నముక్కపల్లె వద్ద జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలపై అన్ని రకాలుగా పన్నులు మోపుతున్నారని శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు, విద్యుత్ ఛార్జీలు 8 సార్లు పెంచారని దానికి అంతం ఎప్పుడో అర్థం కావడం లేదన్నారు, ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసి ఇప్పటికి మూడు సార్లు చార్జీలు పెంచినట్లు తెలిపారు, అలాగే నిత్యవసర వస్తువులన్నీ కూడా 2019కి ముందు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. చివరికి ఆస్తి పన్ను చెత్త మీద కూడా పన్ను వేసిన పరిస్థితి చూస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలను రెండుసార్లు తగ్గించి రాష్ట్రాన్ని కూడా తగ్గించమంటే ఒక్క పైసా తగ్గించని పరిస్థితి చూస్తున్నామన్నారు, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేనటువంటి విధంగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినట్లు తెలిపారు. అనంతరం టిడిపి జాతీయ కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు, రాయచోటి నియోజకవర్గం లో చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథ యాత్రకు విశేష స్పందన లభించింది బహిరంగ సభ పల్లె నిద్ర రచ్చబండ కార్యక్రమాలు చేపట్టారు, వైసిపి పాలనలో ఏ ఒక్క నూతన పరిశ్రమ రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా ఒక్కొక్కటిగా అటు తెలంగాణ ఇటు తమిళనాడుకు వెళ్తున్నాయన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వం వేసిన పన్నులు తెచ్చిన అప్పులు మొత్తం కలిపితే 16 లక్షల కోట్ల రూపాయలు అన్నారు. జగన్ రెండు లక్షల కోట్ల రూపాయలు సంక్షేమానికి ఇచ్చాను అని చెబుతున్నారు, మరి మిగతా సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి అధికారంలోకి రావడం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు, సమావేశంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఈ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముస్లింల పట్ల పచ్చపాత ధోరణితో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి కార్యక్రమాలు శూన్యమన్నారు సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ సాధిస్తుందని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి రూరల్ అధ్యక్షుడు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ప్రజలు ఆ మేరకు సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం నిధులలో గోల్‌మాల్

### రైతు భరోసా కేంద్రానికి తాళాలు వేసిన మహిళ రైతులు



పోరుమామిళ్ళ రూరల్, జూలై 11 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో గత మూడు రోజుల క్రితం అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు బటన్ నొక్కారు. అయితే కడప జిల్లా కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉమా మహేశ్వరి పక్క గ్రామమైన సిద్ధమూర్తి పల్లె నివాసి కావడంతో కేవలం వారి బంధువులకు పంటలు వేయకుండా ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నా నష్ట పరిహారం వచ్చే విధంగా నమోదు చేసి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేసిందంటూ మహిళా రైతులు రైతు భరోసా కేంద్రనికి తాళాలు వేసి నిరసనకు దిగారు. పొలంలో ఎటువంటి పంట వేయని వారికి ఇన్సూరెన్స్ డబ్బులు పడ్డాయని పొలంలో పంటలు వేసి నష్టపోయిన మాకు న్యాయం జరగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీని బట్టి చూస్తే ఒక లింగారెడ్డి పల్లె కాకుండా మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో కూడా ఈ విధంగా జరుగుతుందనే ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి బాటలో నడుస్తుంటే ఇలాంటి ఉద్యోగులు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు మండల పరిధిలోని ప్రతి గ్రామం పర్యటించి నిజమైన లబ్ధిదారులు ఎవరు అనే విషయంపై ఆరాధిసి అర్హులైన వారికి న్యాయం చేకూర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జగనన్న సురక్ష పేద ప్రజలకు సువర్ణావకాశం

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష



కడప, జూలై 11 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇతర రాష్ట్రాల కు ఆదర్శం, స్ఫూర్తి దాయకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా పేద బడుగుబలహీన వర్గాల ప్రజల చెంతకే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాల అందిస్తున్నారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. మంగళవారం కడప నగరంలోని 47, 33, 34వ డివిజన్లలోని సచివాలయాల్లో.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను ఆయన పరిశీలించి.. శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలను పలకరించి.. ప్రభుత్వ సేవల గురించి అడిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇతర రాష్ట్రాల కు ఆదర్శం, స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి సమస్యలను తెలుసుకొని రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా.. ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని ప్రతిఒక్కరికి పథకాలు అందేందుకు అవినీతిరహిత, కుల, మత, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వివక్షత కు తావివ్వకుండా చర్యలు తీసుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారని అన్నారు. అలాగే "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి.. అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వాటిని సచివాలయాల వారీగా "జగనన్న సురక్ష" శిబిరాల్లో పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు "జగనన్న సురక్ష" కార్యక్రమం జరుగుతుందని... ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే.. 1902 నంబరుకు కాల్ చేసి "జగనన్నకు చెబుదాం" ద్వారా ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, స్థానిక కార్పొరేటర్లు పాక సురేష్, చాక్లెట్ గౌస్, అలీ అక్బర్ ఇతర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, సుబాన్ బాషా, అహ్మద్, రామలింగ రెడ్డి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం యాత్రకు సంఘీభావ యాత్ర..

### తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు




కడప వైద్యవిభాగం, జులై 11, ప్రభాతవార్త:

లోకేష్ 2వేల కి.మీ యువగళం మైలురాయి దాటడంతో మంగళవారం కడప నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు నాయకులు సంఘీభావ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నగరంలో డప్పువాయిద్యాల నడుమ భారీ ర్యాలీ చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప అబ్జర్వర్ కరణం బలరాం, రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, జిలానీబాషా, సిటీ అధ్యక్షులు సానపరెడ్డి శివకొండారెడ్డి, లక్ష్మిరెడ్డి, సానపరెడ్డి రవిశంకర్‌రెడ్డి, జిల్లా ఏసీ సెల్ అధ్యక్షులు మల్లేష్ ఆమూరి బాలదాసు, నక్కల శివరాం, సిటీ ప్రధాన కార్యదర్శి జయకుమార్, సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య రాయల్ కరీముల్లా, ఎంపీ సురేష్, మేకల వెంకటేష్ యాదవ్, కత్తి రవీంద్ర, డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, కుంట శివ భరత్, ఆదిల్, ఆరీఫ్, సుబ్బరాయుడు యాదవ్, సిటీ మహిళా నాయకురాలు మీనాక్షి, స్వర్ణముఖి నటి సునీత, పార్వతతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

### జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి



పెద్దకారంపల్లెలో మహిళకు సర్టిఫికెట్ ప్రధానం చేస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జులై 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు త్వరితగతిన అవసరమైన పత్రాలను, సంక్షేమ ఫలాలను అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకారంపల్లె గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు ఆన్‌లైన్‌ద్వారా సిద్ధం చేసిన పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు వేగంగా అవసరమైన సేవలు అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థతో పరిపాలనాపరంగా విప్లవాత్మకమైన సంస్కరణ అని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, వైకాపా నేతలు అలగనూరు బాబు, భాస ్కర్‌రాజు, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, పోలి మురళి, వెలగచర్ల గంగిరెడ్డి, వెంకటరాజు, వేణుగోపాల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్‌లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### పాడా అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు



పులివెందుల, జూలై 11, ప్రభాతవార్త :

పాడా పరిధిలో పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను డిసెంబర్ మాసం నాటికి సంపూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ తోపాటు.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వంత నియోజకవర్గం.. పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతం చేసి.. నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులంతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పులివెందులలో పురోగతిలో ఉన్న మెడికల్ కాలేజీ పనులతో పాటు.. ఆర్ అండ్ బి, పీఆర్, ఇరిగేషన్, హౌసింగ్, వ్యవసాయ మార్కెటింగ్ తదితర శాఖలకు సంబందించి జరుగుతున్న పనులను.. నిదేశిత లక్ష్యం మేరకు పూర్తి చేసి.. రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవానికి సంసిద్ధం చేయాలని.. సబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, జమ్మలమడుగు, కడప, బద్వేలు ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ధర్మచంద్రా రెడ్డి, వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్లు, ఆర్అండ్ బి, పీఆర్, అగ్రికల్చర్ మార్కెటింగ్, హౌసింగ్, మోడల్ టౌన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, ఎపిఎంఎస్ఐడిసి ఎస్.ఈ., ఈఈలు, పాడా అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తుల వద్ద నగదు స్వాధీనం



ప్రొద్దుటూరు క్రైం, జులై 11, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు అమ్మవారిశాల వీధి జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇరువురు వ్యక్తులను పోలీసులకు రాబడిన సమాచారం మేరకు తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న రూ.37,97,500 నగదుస్వాధీనం చేసుకోవడం జరిగిందని వన్‌టౌన్ సీఐ రాజారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు ముందుగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో తనిఖీలు చేయగా ఇద్దరు బ్యాకుల వద్ద ఉన్న బ్యాగులో రూ.37.97 లక్షలు నగదు ఉండడంతో వాటి వివరాలకు ఎటువంటి బిల్లులు లేకపోవడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుపతి ఇన్‌కం ట్యాక్స్ అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. సీఐతో పాటు ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి, సిబ్బందిని ఏఎస్పీ ప్రేరణకుమార్ అభినందించారు.

## వైసీపీ పాలనలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు



పీలేరు, జూలై11 ప్రభాతవార్తః

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలనలోనే అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాయని జీవి రాకేష్‌రెడ్డి అన్నారు,. మాజీ శాసన సభ్యులు జీవి శ్రీనాధరెడ్డి తనయుడు జీవి. రాకేష్‌రెడ్డి సారధ్యంలో పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, అందులో భాగంగా మంగళవారం నాగిరెడ్డి కాలనీలో వైసీపీ నాయకులతో కలిసి పర్యటించారు. వైసీపీ మహిళా విభాగం మారసాని అరుణ మధుసూధన్‌రెడ్డి ఇంటి వద్ద తేనీటి విందు స్వీకరించి యధావిధిగా ఇంటింటా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేశారు. ఈసందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు సంతోషం, చిరునవ్వును చూడాలన్న సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా లంచాలకు అవకాశం ఇవ్వకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమచేయడం గమనార్హం అన్నారు. ప్రజలకు కొండంత అండగా నిలిచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నట్లు నాయకత్వాన్ని మనం నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరు కషిచేయాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు అనునిత్యం ప్రజలకు సేవలు అంఅదిస్తున్నారని ఎప్పుడు నియోజకవర్గంలో అందుబాటులో ఉండే నాయకులనే ఎన్నుకోవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్‌మెంబరు (షామియానా) షఫీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహితా నంద్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు తొలగించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం

IIలో

## విద్యా ప్రమాణాలను పెంపొందించుట అందరి బాధ్యత : డిఇవో

IIలో

## గడప గడపకు మన ప్రభుత్వం పాల్గొన్న ఎమ్మెల్యే



మైదుకూరు, జూలై 11 ప్రభాతవార్త :

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మంగళవారం మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.వార్డులో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రోడ్డు డ్రైనేజీ లేనిచోట వెంటనే వేపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి,మూలె సుధాకర్ రెడ్డి,అట్లూరు సుబ్బారెడ్డి. మూలె భరత్ రెడ్డి, పల్లెపోతుల కిరణ్మయి, చేపల షరీఫ్, తదితర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప ఎన్నారై గ్రూప్ ఆధ్వర్యంలో ఇలియాస్‌కు ఘన సన్మానం..



కడప కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నారై అన్సర్ బాషా, షేక్ గయాస్, బాబు బాయ్, యూఎస్ మహల్ అధినేత ఉస్మాన్ బాషా, రాజా సాబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని నూర్జహాన్ ఫంక్షన్ హాలులో 2వ సారి గల్ఫ్ కన్వీనర్ బి.హెచ్.ఇలియాస్‌ను నియమించినందుకు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవి రెడ్డి, మేయర్ సురేష్‌బాబులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ దేశాలలో ప్రవాసాంధ్రులను ఏకం చేసి వైఎస్ఆర్ పార్టీ కోసం ఎంతో కృషి చేసిన ఇలియాస్‌ను గుర్తించి ఆయనకు గల్ఫ్ కన్వీనర్‌గా 2వ సారి ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన పార్టీ కోసం మరెన్నో సేవలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం బీహెచ్ ఇలియాస్ మాట్లాడుతూ గల్ఫ్‌లో ఏపీ ఎన్ఆర్టీఎస్ స్థాపించినప్పటి నుంచి ఎన్నో సేవలు అందించుటకు ఎన్నారై గ్రూప్ వారు సహాయ సహకారాలలతోనే చేశానన్నారు. నాకు సహాయ సహకారం అందించిన ఎంపీ, ఎమ్మెల్యేలను మరవలేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రమణారెడ్డి, ముమ్మడి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, హఫీజుల్లా, అఫ్జల్‌ఖాన్, డా.సొహెల్, సూర్యనారాయణ రావు, డా.అబిద్, మహిళా నాయకురాలు కార్యకర్తలు, ఎన్ఆర్ఐ గ్రూప్స్ సభ్యులు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువతకు ఆధ్యాత్మికచింతన కూడ అవసరం

### టిడిపి సీనియర్ నేత జగన్‌రాజు



రాజంపేట అర్బన్, జూలై 11 ప్రభాతవార్త

నేటియువత ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని టిడిపి సీనియర్‌నేత జగన్‌మోహన్‌రాజు పిలుపునిచ్చారు. మండలంలోని కూచివారిపల్లె పంచాయతి ఎన్‌టిఆర్ కాలనిలో గ్రామదేవత శంకులమ్మ జాతరకు స్థానికులు జగన్‌రాజును ఆహ్వానించారు. శంకులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్థానికంగా జరిగే దైవ కార్యక్రమాల్లోను, సేవా కార్యక్రమాల్లోను ప్రజలను భాగస్వాములు చేసేందుకు ముందుండి నడవాలన్నారు. నేటి సమాజానికి యువత భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్‌నాయుడు, హరిక్రిష్ణ, మున్నా, సురేంద్ర, అశోక్, గోపి, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథ సందర్భంగా సర్వపాపహారం

### డాక్టర్ గానుగపెంట హనుమంతరావు

నందలూరు, జులై 11 ప్రభాతవార్త

నందలూరు మండలంలో వెలసిన అతిపురాతన దేవాలయంలో ఒకటి శ్రీసౌమ్యనాథస్వామి ఆలయం అని, ఈ ఆలయం సందర్శనం సర్వపాపహారం సకల సంపత్కర అని శ్రీసౌమ్యనాథ దివ్యనామం గ్రంధ రచయిత విద్వాన్ డాక్టర్ గానుగపంట హరినాథ్‌రావు అన్నారు. ఈ ఆలయంపై పరిశోధనలు చేయాలని ఆలయం యొక్క విశిష్టతను జిల్లాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆలయం 11వ శతాబ్దం కాలంనాటి రాజరాజ కులోత్తుంగ చోళునిచ్చే నిర్మితమైన ఈ ఆలయం పాండ్య, కాకతీయ, విజయనగర, మట్లీరాజులు దశలవారిగా నిర్మాణాలు చేసి అభివృద్ధి చేశారన్నారు. పదకవితా పితామహుడు అయిన తాళ్లపాక అన్నమాచార్యులు అర్చించి కీర్తించిన ఈ ఆలయానికి ఇంకా తగిన గుర్తింపు రాలేదన్నారు. సమగ్ర చారిత్రక పరిశోధన జరగాలి. సంపూర్ణమైన శ్రీ సౌమ్యనాథ ఆలయాన్ని గుర్తించి పౌరాణిక చారిత్రక, సాహిత్య, శాసన, మండలిక సమగ్ర పరిశోధన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమంతరావు అభిప్రాయపడ్డారు. శైవ వైష్ణవ మతబేదం పూర్తిగా ఉన్నకాలంలో ఈ ఆలయం వెలసిందన్నారు. సౌమ్యనాథస్వామి కిందిభాగంలో ఒక శివాలయం ఉన్నట్లు పురావస్తుశాఖ గుర్తించి కొంత భాగం తవ్వకాలు జరిపించిందన్నారు. ఈ ఆలయం సమీపంలోని ఆడపూరు బౌద్దరామంలో సమగ్రంగా తవ్వకాలు జరిపి అమూల్యమైన మన ప్రాచీన వారసత్వ సంపదను ప్రభుత్వం తెలుగుజాతికి కానుకగా అందించాలన్నారు. తాను(హనుమంతరావు) రచించిన సౌమ్యనాథ సుప్రభాతాన్ని గాయకులచే అర్థవంతంగా పాడించి రికార్డింగ్ చేయించి భక్తులకు అందించాలని శ్రీసౌమ్యనాథస్వామి చరిత్ర గ్రంధ రచయిత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ నియంత్రణ పాటించాలి

సంబేపల్లె, జులై 11, ప్రభాతవార్త:

దేశ జనాభా రోజు రోజుకు పెరిగిపోతోందని తద్వారా అనర్థాలు ఎన్నో జరుగుతాయని ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ చేపట్టాలని సంబేపల్లి వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని తెలిపారు. జనాభా పెరగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రాణి, సూపర్‌వైజర్లు సదాశివారెడ్డి, కృష్ణవేని, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయం చేసే పరిస్థితులు లేవు

### మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం చేసే పరిస్థితుల్లో లేరని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరా రెడ్డి తెలిపారు. నెహ్రు రోడ్ లోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటనలో ఆర్‌బికే ద్వారా రైతులకు మేలు చేశామన్నది హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆర్‌బికెల ద్వారా చేసిందేమీ లేదని రైతులకు నాణ్యమైన పనిముట్లు ఏవి అందించలేదన్నారు. యంత్రాలకు, పనిముట్లకు అసలు సబ్సిడీలే ఇవ్వలేదన్నారు. నకిలీ పత్తి విత్తనాలతో రైతులు నిండా మునగారన్నారు. నకిలీ విత్తనాలు రాకుండా ప్రభుత్వం ఎటువంటిచర్యలు తీసుకోలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏమి ముందుకు సాగడం లేదని కేంద్ర ప్రభుత్వమే స్పష్టం చేసిందన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం పై ప్రత్యేక శ్రద్ధ చూపేవారని వైసీపీ ప్రభుత్వంలో ఇంతవరకు పూర్తి స్థాయిలో పని చేసింది లేదన్నారు. అక్క చెల్లెమ్మలు అంటూమోసం చేసి అధికారాన్ని మళ్లీ పొందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఇక ప్రజలను ఎంతోకాలం జగన్మోహన్ రెడ్డి మోసం చేయలేడు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎర్రన్న వద్ది బాలుడు పాల్గొన్నారు.

## నందిమండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

### - కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నేతలు



పెండ్లిమర్రి, జులై 10, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామంలో మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ తెదేపా కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రభుత్వ అరాచకాలను వివరిస్తూ పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, డీజిల్, విద్యుత్తు, బస్ ఛార్జీలు ఇలా ప్రతి దానిపై బాదుడు గురించి వివరించారు. తెదేపా ప్రభుత్వం వస్తే భవిష్యత్తుకు గ్యారెంటీని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వల్ల మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని, అర్హులైన వారికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితమని, నిరుద్యోగ బృతి తదితర పథకాల మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని చంద్రబాబునాయుడు సీఎం అయితేనే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. యువగళం పాతయాత్ర 2వేల కి.మీ చేరడం శుభ పరిణామమని మహిళలు, ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిశోర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, అన్నమయ్య రాజగోపాల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు తెదేపా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :

సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అద్వార్యంలో "ప్రపంచజనాభా దినోత్సవం" పురస్కరించుకొని ఎర్రముక్కిరెడ్డి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశముల యూపీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సునీల్ మాట్లాడుతూ బాల్యవివాహము చట్టరీత్యా నేరమన్నారు. వివాహ వయస్సు ఆడవారికి 21 సం? లు, మగవారికి 25 సం.లు ఉండాలన్నారు. బిడ్డకు మధ్య ఎడం పాటించాలని తద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యంగా ఉంటారన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టలంటే కుటుంబనియంత్రణ పద్దతులను పాటించాలన్నారు. కుటుంబ నియంత్రణ పద్దతులను అవగాహన కల్పించారు. సొసైటి అధ్యక్షుడు సుబ్బారెడ్డి కుటుంబ సంతోషం మరియు శ్రేయస్సు కోసం కుటుంబనియంత్రణ పద్దతులను పాటిద్దామని ప్రతిజ్ఞ చేయించాడు. అనంతరం వైఎంఆర్ కాలనీ పురవీధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సొసైటి సభ్యులు చంద్ర ఓబుళరెడ్డి, నరసింహ్మారెడ్డి, అల్లాబకష్, రమణమ్మ మరియు యూపిహెచ్ సిబ్బంది, ఆశాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్..



కడప కార్పొరేషన్, జులై 11, ప్రభాతవార్త:

విద్యుత్తు అంతరాయం కారణంగా కడప అంగడివీధిలో పలు గృహాలలో వస్తువులు పాడయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో 17వ వార్డులో విద్యుత్తు పోవడం కారణంగా మా ఇంటిలో ఆస్తి నష్టం జరిగిందని బి.హరి తెలిపారు. సుమారు రూ.5లక్షలు నష్టం జరిగిందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల ఇళ్లలో టీవీలు, ఫ్రిజ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలి పాడైపోయాయన్నారు. వెంటనే ఫైర్ ఇంజిన్ అందుబాటులోకి రావడంతో అదుపు చేయడం జరిగిందన్నారు.

## అసమానతలు తొలగించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జూలై 11, ప్రభాతవార్త :

రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ సోములవారిపల్లె పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి ఆధ్వర్యంలో ఒకటవ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో సాంకేతిక కారణాలవల్ల పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష అని పేర్కొన్నారు. వారి పల్లె పంచాయతీ పరిధిలోని ఒకటవ సచివాలయంలో వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం 800 మంది దరఖాస్తు చేసుకోగా 670 మందికి మంజూరు చేస్తూ పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు ప్రధానంగా గత ప్రభుత్వం లో చేసిన సాధికారిక సర్వే వల్ల అర్హత ఉన్నా లబ్ది చేకూరని సమస్యలు ఉన్నాయని గ్రహించామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు ఉన్నతాధికారులతో సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి (హౌస్ మల్డ్ మ్యాప్) ప్రజా సాధికారిక సర్వేను తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు అలాంటి సమస్య తొలగిన అనంతరం ఎంతోమందికి సంక్షేమ పథకాలు లబ్ది చేకూరుతుండడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు నగదును జమ చేస్తుంటే సీఎం జగన్ సొమ్మును ఏమైనా పంపిణీ చేస్తున్నారా అన్న ప్రతిపక్షాలకు ఆయన చురకలండించారు గత చంద్రబాబు పాలనలో ఇదే ప్రజల సొమ్మును పేద ప్రజలకు ఎందుకు పంపిణీ చేయలేదో చెప్పగలరా అని ప్రశ్నించారు ఎందుకంటే పేద ప్రజల బాగోగులపై మీకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత చంద్రబాబు పాలనకు ప్రస్తుత జగన్ పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. విద్యను ప్రోత్సహించే విధంగా పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలని విద్యలో విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు నాడు నేడు మనబడి పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు ఇలాంటి ఆలోచనలు గత పాలకులకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో సోములవారిపల్లె పంచాయితీ ఎంతో అభివృద్ధి చెందిం దన్నారు. గ్రామంలో ప్రతి వీధిలో సిసి రోడ్లు విద్యుత్ దీపాలు త్రాగునీరు అందు బాటులో ఉండే విధంగా చేసామన్నారు కేవలం మురుగునీటి కాలువల సమస్య ఒక్కటే మిగిలిందని అది కూడా 2024 ఎన్నికల అనంతరం మురుగునీటి కాలువల నిర్మాణాన్ని తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నజీర్ అహ్మద్, సోములవారిపల్లె ఎంపిటీసీలు గోటూరు భాలగురమ్మ , పల్లా లక్ష్మీదేవి, సుభాష్ చంద్రబోస్ మహబూబ్ బాషా పంచాయతీ సెక్రెటరీ హరినాథ్, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి నాయకులు గోటూరు వెంకటేష్ కంభం పాములేటి మరియు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



ప్రొద్దుటూరు రూరల్, జూలై 11, ప్రభాతవార్త :

మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.జి.హనీఫ్ బాబ అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పదహారు సచివాలయాల పురవీధులలో అవగాహన ర్యాలీలు చేయడమైనది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ స్వాతంత్ర్య అమృత మహొత్సవం సందర్భంగా కుటుంబ సంతోషం మరియు శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్దతులను పాటిద్దామని ప్రతిజ్ఞ చేద్దాము"అని కుటుంబ నియంత్రణ పాటించి జనాభాను అరికట్టాలి, ఆడ మగ ఎవరైన ఒక బిడ్డ చాలు అని, చిన్నకుటుంబం చింత లేని కుటుంబం అని ఈరోజు జనాభాను నియంత్రించడం ద్వార రేపు భవిష్యత్తును ఆస్వాదించండి అనే నినాదాలతో ర్యాలీ చేసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ అధిక జనాభా వలన ఏర్పడే సమస్యలను తెలియ జేయడమే ర్యాలీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డీ.పీ.యం.ఓ శ్రీను, సీహెచ్ఓ క్రిష్ణమ్మ, హెచ్ఈ శోభారాణీ, సూపర్ వైజర్స్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ, ఫార్మసిస్టు శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ మధు, స్టాఫ్ నర్సు విజయమ్మ, సరోజ, సుబ్బమ్మ, యల్.టీ ప్రసాద్, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ల సీహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బాలురు, బాలికలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి

### సంబరాలు జరుపుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు, జూలై 11, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన యువగలం పాదయాత్ర 155 రోజులు 2000 కిలోమీటర్లు పూర్తిచేసిన సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు మంగళవారం తన నివాసంలో తెలుగు యువత సభ్యుల మధ్య భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా నాగరాజు మాటాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండడుతూ వైసిపి నాయకుల అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యవంతులను చేసే విధంగా 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టాలన్న సంకల్పంతో నారా లోకేష్ కుప్పంలో పాదయాత్ర ప్రారంభించి నేటికి 2000 కిలోమీటర్లు పూర్తి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా అడ్డుపడుతున్నా మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. పాదయాత్రకు రాష్ట్రంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రజలు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోతుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన జ్యోషం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ కార్యదర్శి పల్లా సాయిరాం నల్లబోతుల యూత్ సభ్యులు లోకేష్,రవి చంద్ర రెడ్డి,సుభాన్,మనోజ్,శ్రీను, అశోక్ రెడ్డి,మధు,హర్ష,రవి తేజ,ప్రదీప్, మోక్షిత్, ప్రతాప్,కిరణ్, బాలు, సుధీర్ పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలి



లక్కిరెడ్డిపల్లె, జులై 11, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు సాగు సాయం అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ ఉదయ శంకర్‌రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతుకు రూ.2.45లక్షలు అప్పు భారం మోస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహాయాలు అందించలేదన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక సబ్సిడీ విత్తనాలు లేక ఎరువులు మందులు ధరలు ఆకాశం అంటుతున్నాయని రైతు అప్పో సప్పో చేసి పంట సాగు చేస్తే గిట్టుబాటు ధర లేక మధ్యలో రైతు నష్టపోతున్నాడని ప్రభుత్వం దృష్టి పెట్టి రైతు పండించిన పంటనఉ మార్కెట్‌లో కొనుగోలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు గంగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలను పెంపొందించుట అందరి బాధ్యత

### - జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి



కడప ఎడ్యుకేషన్, జులై 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పొందించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోనని సభాభవనంలో ఎంఈవో అడ్మినిస్ట్రేటివ్ అకాడమిక్ సిబ్బందితో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అందుకు సంబంధించి మండల స్థాయిలోనే స్క్రూటినీ చేయాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్ ప్రతి పాఠశాల వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి చెల్లింపు వెబ్‌సైట్ నుంచి తప్పనిసరిగా ఉండాలని పాఠశాల నుంచి వెళ్లిన వెంటనే విద్యార్థిని ఆన్‌లైన్ నుంచి తొలగించి విద్యార్థి చేరిన పాఠశాలలో నమోదు చేసుకున్నందుకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది బ్రహ్మానందరెడ్డి, జ్వాలా పతి, చైల్డ్ ఇన్ఫో, టీచర్స్, స్టూడెంట్స్ అటెండెన్స్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, డీఈవో కార్యాలయ ఏడీ దేవరాజు, ఎంఈవో అడ్మినిస్ట్రేషన్ అకాడమిక్, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యా శాఖ కార్యాలయ సమగ్ర శిక్ష, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22న ప్రత్యేక లోక్ అదాలత్

కడప లీగల్, జులై 11, ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకోవాలని ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి కవితలు తెలిపారు. మరింత సమాచారం కోసం 08562 258622, 244622 నంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కరించేందుకే జగనన్న సురక్ష ఎంపిపి



వీరబల్లి, జూలై 11 ప్రభాతవార్త :

ప్రజల సమస్యలు పరిష్కరించుట కొరకే జగనన్న సురక్ష కార్యక్రమం అని మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం పెద్దివీడు, ఒడివీడు పంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మండల ప్రజల సమస్యలను పరిస్కారం కొరకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు 11 రాకలైన సమస్యలను ఉచితంగా తీర్చుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా కుల ధ్రువీకారణ, ఆదాయ ధ్రువీకారణ, భూ సమస్యలు, జనన, మరణం, పత్రాలను, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, వివిధ రకాల సమస్యలను పరిష్కరించుటకొరకు, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులాసమ్మ, ఎంపీడీఓ మల్లేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఒడివీడు సర్పంచ్ శంకరమ్మ, పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి, సంగం వాండ్లపల్లి సత్పంచ్ స్వామి, సచివాలయ వైసీపీ మండల కన్వీనర్ నరేష్, పెద్దివీడు సొసైటీ అధ్యక్షుడు అమర్నాదా రెడ్డి, వైసీపీ నాయకులు అన్సర్ బాషా, సుబ్బరామ రాజు, సచివాలయాల సిబ్బంది, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువగలం పాదయాత్ర 2000 కి.మీ. పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసిన నందమూరి అభిమానులు



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :

ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను గుర్తిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్రప్రజలందరితో మమేకమై, ప్రజల బంగారు భవిష్యత్తుకు తానున్నాని భరోసాతో పాటు చక్కటి ప్రణాళికలు రూపొందిస్తూ, వైసిపి ఆగడాలను లెక్కచేయకుండా 4000 కిలోమీటర్లు- 400 రోజులు అంటూ ఒక్కడిగా మొదలై వేలాదిగా తోడై, లక్షలాది మందికి చేరువై, కోట్లాది గుండెలను తాకుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం-పాదయాత్ర దిగ్విజయంగా 2000 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురష్కరించుకుని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక రామేశ్వరం నందలి వికాస్ విహార్ మానసిక వికలాంగుల శిక్షణాకేంద్రం నందలి బాలబాలికల సమక్షంలో యువగళం 2000 కేక్ కట్ చేసి, ఆయన యువగళం-పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకున సందర్భంగా కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ,కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్,నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె. వెంకటసుబ్బయ్య, కార్యవర్గసభ్యులు డా.మచ్చా నాగభూషణం(అఖండ) లతో పాటు వికాస్ విహార్ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

## జగనన్న సురక్ష పేదలందరికీ రక్ష



రామాపురం, జూలై 11 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద బలహీన బడుగు వర్గాల ప్రజలందరికి రక్ష లాంటిదని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలో గోపగుడిపల్లె చిట్లూరు గ్రామ సచివాలయాలలో గ్రామ సర్పంచులు సరోజమ్మ రామానుజులు ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్నో ఏండ్లగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమకు కావాల్సిన సర్టిఫికెట్లను గ్రామాలలో వాలంటీర్ల గుర్తించి జగనన్న సురక్ష ద్వారా లబ్దిదారులకు అందడం అంటే ప్రజల వద్దకు పాలనను తలపిస్తుందని వారు అన్నారు. గోపగుడి పల్లెలో274 చిట్లూరులో115 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుస్మిత తాసిల్దార్ అరవింద్ కిషోర్ ఎంపీడీవో హైదర్ వల్లి ఏపిఎం దేవసేన ఏపీవో సురేంద్రనాథ్ రెడ్డి జేఈ చంద్ర ఓబుల్ రెడ్డి ఏవో శివశంకర్ మండల ఉపాధ్యక్షులుబాబు ఉపసర్పంచ్ లు మామిళ్ళ శివయ్య మురళిమోహన్ రెడ్డి రాఘవ ఆర్ఐ రవికుమార్ వీఆర్వోలు సుబ్బారెడ్డి వెంకటసుబ్బయ్య పార్టీ నాయకులు రఘురామయ్య ముంగర సుబ్బయ్య మాంటిరి కమిటీ సభ్యుడు శివశంకర్ హరినాద్ రెడ్డి శంకర్ రెడ్డి సచివాలయాల సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన యాడ్ సెట్ ప్రవేశాలు



వైవీయూ, జూలై 11 ప్రభాతవార్త

నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు సోమ, మంగళ వారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియకు విద్యార్థుల నుంచి స్పందన లభించింది. వైస్ ఛాన్సలర్ (సెట్ కమిటీ ఛైర్మన్)ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, (ఏడసెట్-23) కన్వీనర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ జరిగింది. ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏడీసెట్)- 2023కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించారు. క్యాంపస్ లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. సోమ, మంగళ వారం రెండు రోజులు కౌన్సలింగ్ కు హాజరైన విద్యార్థులు ప్రవేశాలు పొందారు. బీఎఫ్ఏ లో పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైన్, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్, శిల్పం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించారు.

## సమస్యల పరిష్కారానికి వినతి



వైవీయూ, జూలై 11 ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయ లా పరీక్షలను అకడమిక్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని బసవరామ తారక మెమోరియల్ లా కళాశాల కరస్పాండెంట్ ఎస్ గోవర్ధన్ రెడ్డి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రక్రియ పూర్తయిన తర్వాత ఫలితాలను సకాలంలో విడుదల చేయాలని కోరారు. సెమిస్టర్ పరీక్షల మూల్యాంకనం చేయడానికి అఫిలియేటెడ్ లా కళాశాలల ఫ్యాకల్టీ కి అవకాశం ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ ప్రాసెసింగ్ లో సాంకేతిక సమస్యలను సరిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ సానుకూలంగా స్పందించారు.

## బ్రహ్మసాగర్ నుంచి ఆర్టీపీపీకి వచ్చే పైపులైను లీకేజీ



ప్రొద్దుటూరు క్రైం, జులై 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు బైపాస్ రోడ్డు మార్గం పక్కన ఆర్టీపీపీ పైపులైను లీకేజీ అయ్యి రెండు మూడు రోజులవుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. స్థానికులు ఎవరికి చెప్పాలో అర్థం కాక ఈ పైపులైనుకు పర్యవేక్షణ లేక ఉత్పత్తి కావాల్సిన నీరును బ్రహ్మసాగర్ నుంచి రైతుల త్యాగం వృథా అవుతోంది. తాగునీటికి సాగునీటికి నీళ్లు లేకపోయినా రైతులు ఉత్పత్తికి కావాల్సిన నీళ్లను త్యాగం చేశారు. కానీ నీళ్లు తరచూ పైపులైను లీకేజీ వల్ల వృథాగా పోతున్నా సకాలంలో స్పందించకపోవడం దారుణమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీపీపీ అధికారులు కళ్లు తెరచి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## గుర్రంకొండలో జగనన్న సురక్ష కార్యక్రమంకు విశేష స్పందన

గుర్రంకొండ, జూన్ 11, ప్రభాతవార్త



గుర్రంకొండగ్రామానికి సంభంధించి ఆగ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంకు ప్రజల నుండీ విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 436 మందికి సర్టిఫికెట్‌లు జారీ చేయడం జరిగిందని ఎంపిటిసి ఖధీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అప్పల్ల, ఎంపిటిసి ఖధీర్‌లు మాట్లాడుతూ జగన్న సురక్ష కార్యక్రమం చేపట్టడంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మరింతగా చేరువైనట్లు తెలిపారు. ప్రజల అవసరాలకొరకూ ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్ళి చేరవేసిన సంక్షేమ పథకాల గురించి వివరించినట్లు తెలిపారు. గతంలో వారాలు, నెలలు తిరిగినా పనులు జరిగేవి కావని అయితే ప్రస్తుతం వాలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి ప్రజలకు కావాల్సి న సర్టిఫికెట్‌లు అందజేస్తున్నారని అన్నారు. లబ్ధి పొందిన ప్రతి కుటుంబం జగనన్నకు అండగా వుండి ముఖ్యమంత్రిగా మరొకసారి అవకాశం ఇవ్వాలని సూచించారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు జగన్ ఒక్కడేనని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, తాశిల్దార్ ఖాజాబి, ఎంపిడిఒ వెంకటేశ్, కార్యదర్శి విశ్వనాద్, మణికుమార్, నిసార్ నాయకులు నూర్, సోని సైదుల్లా, మురాషావలి, వార్డుమెంబర్ తాజ్ పాల్గొన్నారు.

## శ్రీవారినగర్‌లో వైభవంగా అమ్మవారికి దీలుబోణాలు

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారినగర్‌లో వెలసియున్న బోయకొండ గంగమ్మకు మంగళవారం స్థానిక వాసులు దీలుబోణాలు పట్టి వైభవంగా పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి దీలు మోసి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారిని ప్రతిష్టించి 41రోజులు పూర్తి అయిన సందర్భంగా జాతర తరహాలో అమ్మవారికి పూజలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళలు ప్రత్యేకంగా పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొన్నారు. శ్రీవారినగర్‌కు చెందిన ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు వైభవంగా జరిగాయి.

## అర్హులందరికి పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

అర్హులందరికి వందశాతం ప్రభుత్వ పథకాలను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని కోళ్లబైలు-2 గ్రామ పంచాయితీ పరిధిలోనూ, పోతబోలు గ్రామ పంచాయితీలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ధరఖాస్తు చేసుకున్న వెంటనే పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలను వైకాపా ప్రభుత్వం అందచేస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఉచితంగా 11రకాల ప్రభుత్వ సర్వీసులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే మండల, జిల్లా ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరిగేవారన్నారు. ప్రస్తుతం ఇండ్లవద్దకే పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డప్ప, సర్పంచ్ శశికళ, డిపిఒ ధనలక్ష్మి, వైఎస్ఆర్ సిపి నాయకులు బండి మనోహర్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిటికళాశాలను ప్రభుత్వం కాపాడాలి

### జనసేన, బిఎస్‌పి నాయకులు ధర్నా

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :



పట్టణంలోని బిటి కళాశాల ముందు మంగళవారం జగసేన, బిఎస్‌పి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి మాట్లాడుతూ నిర్వీర్యం అయిపోతున్న బిటి కళాశాలను కాపాడాలని గతంలో పూర్వ విద్యార్థులు, అఖిలపక్ష పార్టీ నాయకులతో కలిసి పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు కళాశాలను ప్రభుత్వపరం చేస్తామని చెప్పడంతో గతంలో వారికి అభినందనలు తెలపడం జరిగిందన్నారు. అయితే బిటి కళాశాలను యూనివర్శిటి చేస్తామని చెప్పి ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి జీఓ రాలేదన్నారు. దీంతో కళాశాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీకి నోచుకోక విద్యావిధానం కుంటుపడుతోందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన కళాశాలను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు బందెల గౌతం కుమార్, జనసేన నాయకులు జంగాల శివరామ్, జగదీష్,ల క్ష్మీపతి, అడప సురేంద్రతదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం-3లో జగనన్న సురక్ష కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్ జులై 11ప్రభావార్త:



పోరుమామిళ్ళ పట్టణంలోని సచివాలయం-3లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండల ఉపాధ్యక్షుడు సి. బాష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మరింత మేలు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారులకు పరిష్కారం జరిగేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని సదుపాయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాజశేఖర్, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, డిప్యూటి తహశీల్దార్, ఎంపిడివో చంద్రమౌళి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుర్గాలమ్మ జాతర

రామసముద్రం, జులై 11 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతర బుధవారం ఉదయం అభిషేకాలు అర్చనలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే గురువారం అమ్మవారికి భోణాలు మోసి ప్రత్యేక పూజలు నిర్వహణ భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించి అమ్మవారికృపకు బాగ్యులు కావాలని తెలిపారు.

## మదనపల్లె క్రికెట్‌లీగ్‌ను విజయవంతం చేయండి




మదనపల్లెక్రైం, జులై 11 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని మిషన్‌కాంపౌండ్‌లో మొట్టమొదటిసారిగా ఫ్లడ్‌లైట్స్ వెలుగులో ఈనెల 13నుండి 15వరకు శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లె క్రికెట్ లీగ్‌ను విజయవంతం చేయాలని ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ తెలిపారు. మంగళశారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో యువతను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటిసారి ఫ్లడ్‌లైట్స్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 13టీములు పేర్లు నమోదు చేసుకొన్నారన్నారురు. వీరందరికి క్రికెట్ ఆడేందుకు అవసరనమైన కిట్లు సంస్థ తరపున ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. యవతతో పాటు ప్రజలను ఉత్సాహపరిచేందుకు గిఫ్ట్‌కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. క్రికెట్ చూసేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సి న అవసరం లేదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్, సీనియర్ క్రీడాకారుడు సాయిశేఖర్‌రెడ్డి,సంస్థ సభ్యులు సునీల్, లోకేష్, మమాకర్, భార్గవ్, భరత్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక



కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంకు చెందిన విద్యార్థులు ఏడుగురు ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు తమిళనాడులోని సేలంలో ఉన్న శక్తిఆటోమేటీవ్ ఇండస్ట్రీలో నెలరేఓజులు పాటు ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆయన తలెఇపారు. వీరికి స్టైఫండ్ కింద రూ.8వేలు అందజేస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, విభాగాదిపతి డాక్టర్ లక్ష్మణరావు తదితరులు అభినందించారు.

## మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :



మదనపల్లె ప్రాంతంలో టమోటా రైతాంగం కోసం ఆధారిత పరిశ్రమ నెలకొల్పుతామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేప్పిన మాటలను నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ టమోటా ధరలు ఒకసారి ఆకాశాన్నింటి మరోసారి గిట్టుబాటు ధరలు లేకుండా రోడ్లమీద పడేస్తున్న దృశ్యాలు జిల్లాలో ఉన్నాయని టమోటా ధరలు స్థిరంగా ఉండేటట్లు చూడాలని ఆయన కోరారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ళు అవుతున్నా టిడ్కో గృహాలను లబ్దిదారులకు పంపిణీ చేయాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు లేదన్నారు. వైసిపి అరాచకపాలనతో భూమాఫియా, మైన్ మాఫియా, ఇసుక మాఫియా పెరిగిపోయి, విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలు మోయలేని భారాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలపై మోపారన్నారు. కనీసం టమోటా రైతుల కోసం మంత్రి ఇచ్చిన మాట అయిన నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబశివలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యే

కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :



గడప గడప కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తక్షణమే పరిష్కరించారు. మంగళవారం కురబలకోట మండలం అంగళ్ళులో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అంగళ్ళుకస్పాలో పర్యటించి ఇంటింటికి వెళ్ళి సమస్యలను ప్రస్తావించారు. గతంలో ఏ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ పథకాలను అమలు చేసి బాగా లబ్దిపొందారిన ప్రస్తావించారు. ప్రతి ఇంటికి నవరత్నాల్లో భాగంగా కనీసం నాలుగు, ఐదు పథకాల ద్వారా లబ్దిపొందారని తెలిపారు. ప్రజలు వీధిదీపాల, సిసిరోడ్లు, కాలువల కోసం విన్నవించగా తక్షణమే వాటికిపరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఈఓపిఆర్‌డి అబ్దుల్‌షుకూర్, గ్రామసెక్రటరీ ఎంజిటి ప్రసాద్, సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన ప్రశాంత్

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :



రాష్ట్ర భారతీయ జనతాపార్టీకి నూతనంగా అధ్యక్షురాలైన పురందేశ్వరీని మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్‌కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాయలసీమ జిల్లాలోని అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో బిజెపి పరిస్థితి గురించి ఆమెకు వివరించారు. ముఖ్యంగా మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో భారతీయ జనతాపార్టీ బలోపేతానికి తీసుకోవాల్సి న చర్యలపై రాష్ట్ర అధ్యక్షురాలుకు వివరించారు.

## అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధం

### - డా॥ పి.జ్యోత్స్న

బద్వేలు అర్బన్, జులై 11 ప్రభాతవార్త :



అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥ పి.జ్యోత్స్న, డా॥ స్వర్ణలత, డా॥ జె.వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనాభా పెరుగుదల దేశ ప్రగతికి అవరోధమని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో డా॥ జె.వినయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్‌వైజర్ వెంకటమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆయుష్ సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు పరిష్కార వేదిక

### - మదనపల్లె ఆర్డీవో మురళీ



తంబళ్లపల్లె, జులై 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఓ పరిష్కార వేదికగా నిలిచినట్లు మదనపల్లి ఆర్డీవో మురళీ తెలిపారు. మంగళవారం కన్నెమడుగులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచులు శ్యామలమ్మ, జ్యోతిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సర్టిఫికెట్ల మంజూరుతో పాటు సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ముందున్నట్లు చెప్పారు. భూముల రీ సర్వే దశలోనే ఏ సీఎంకి తట్టని ఆలోచన మన సీఎం ద్వారా ఈ కార్యక్రమం జరగడం రైతులకు భవిష్యత్తులో భూ తగాదాలు జరగబోవన్నారు. స్పెషలాఫీసర్ సందప్ప మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని పెద్ద ఎత్తున సర్టిఫికెట్లు పొందడంతో పాటు స్థానికంగా గల సమస్యలను గ్రామ సభలో చర్చించి పరిష్కరించుకోవడం శుభ పరిణామమన్నారు. మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర సీఎం జగన్ మాన పుత్రికగా అభివర్ణించారు. అనంతరం కన్నెమడుగు, మర్రిమాకులపల్లి పంచాయతీలోని 106 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఆర్డీవో, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహేష్, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేవన చౌడేశ్వర, ఏపీఎం గంగాధర్, ఏపీఓ అంజనప్ప, ఎంఈవో త్యాగరాజు, పీఆర్ఏఈ హరినాథ్, సీసీ అంషీర బేగం, కార్యదర్శులు జ్ఞానశేఖర్‌రెడ్డి, సుశీల, అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## వగళ్ల, నూతనకాలువ గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం

కేవి.పల్లె, జూలై 11 ప్రభాతవార్తః



మండలంలోని వగళ్ల నూతన కాలువ గ్రామ సచివాలయాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచిల అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ద్వారా వివిధ రకాల సర్టిఫికేట్లును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచిలు రెడ్డి కాంతమ్మ, వెంకటమ్మ, తహశీల్దారు నరసింహులు, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఈవోపీఆర్డీ సిగ్బతుల్లా,ప్రత్యేక ఆహ్వానితులు ఆంజినేయులు, ఖాదర్‌బాషా, మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు రామకొండారెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

## నూతనకాలువ బస్టాండులో పవన్ దిష్టి బొమ్మ దగ్ధం

కేవి.పల్లె, జూలై 11 ప్రభాతవార్తః



మండలంలోని నూతనకాలువ బస్టాండు వద్ద మంగళవారం పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరచడంలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న వలంటీర్లను అనుచితంగా మాట్లాడడం సబబు కాదని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ వలంటీర్ల సంఘం అధ్యక్షులు కిరణ్‌కుమార్, కోర్టు సుబ్బారెడ్డి, వలంటీర్లు

## పరిమిత సంతానం ప్రగతికి మూలం

### డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు, జూలై 11 ప్రభాతవార్తః



జనాభా పెరుగుదలలో పరిమితిని పాటించినప్పుడే దేశం పురోగతి బాటలో పయనిస్తుందని పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాంగణంలో డాక్టర్లు చంద్రశేఖర్, సతీష్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రారంభించారు. ఉత్పత్తి అయ్యే మానవ వనరుల ఆధారంగా జనాభా ఉండాలని, అధిక జనాభా కారణంగా కూడు, గుడ్డ నీడ కొరత ఏర్పడి ఉన్నత స్తితి నుంచి లేని స్థితికి వ్యక్తి జీవనం నెట్టబడుతుందన్నారు. కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్వత పద్ధతులపై అర్హులైన దంపతులు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చం ద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, సీహెచ్ఓ జయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, విద్యాసాగర్, కుసుమ, చిన్నప్ప, మోహన్ ఎఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం

పీలేరు, జూలై 11 ప్రభాతవార్తః



కలికిరి పట్టణంలోని మదనపల్లె- తిరుపతిరోడ్డు మార్గంలో సీఎల్ఆర్‌సీ బిల్డింగ్ నుంచి రైతు మార్కెట్ వరకు రోడ్డుకు ఇరువైపులా జాతీయ రహదారికి సంబంధిన భూములు కబ్జాకు గురై దుకాణాలు ఏర్పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు కొంతమంది కోరారు. రోడ్డు స్థలం ఆక్రమించుకోవడంతో రోడ్డు ఇరుకు కావడంతో ఇటీవల ప్రమాదాలు కూడా జరిగాయని సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకుని ప్రమాదాలు నివారించాలని ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నాలుగు లీటర్ల సారాయి స్వాధీనం : వ్యక్తి అరెస్టు

పీలేరు, జూలై11 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్ల ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు జరిపిన దాడుల్లో పీలేరు మండలం బోయపల్లెకు చెందిన నరసింహులు వద్ద నాలుగు లీటర సారా ఉండగా అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

**పేకాట స్థావరంపై దాడి - 10 మంది అరెస్టు- రూ.46190 నగదు స్వాధీనం**

పీలేరు మండలంలోని కొండ్రెడ్డిగారిపల్లెలో పేకాట స్థావరంపై దాడులు చేయగా కొండ్రెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన 10 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.46190లు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.దాడుల్లో ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, పీసీలు సుధాకర్, బాలకష్ణ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11రకాల సేవలు ప్రజలకు ఉచితం

వాల్మీకిపురం, జూలై 11 ప్రభాతవార్తః



జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని స్థానిక ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి గంగులమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ ఖలీమ్ మాట్లాడుతూ గతంలో ఏదైనా కులం ,ఆదాయం , జనన, మరణ సర్టిఫికేట్లు కావాలంటే మీసేవ కేంద్రంలోనూ, లేక గ్రామ సచివాలయానికి వెళ్లి నిర్దేశించిన రుసుం చెల్లించి సర్టిఫికేట్లు పొందేవారని, ప్రస్తుతం జగనన్న సురక్ష ద్వారా మీగ్రామం, మీ ఇంటి వద్దకే వచ్చి ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా సర్టిఫికేట్లును అందించడం జరుగుతుందన్నారు. ఎంతో అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ ఈవో ఉదయ్‌కుమార్, ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు రాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎంకు వినతి

### - వడ్డెర సంఘం యువ నాయకుడు నంద్యాల నాగరాజు

కడప వైద్యవిభాగం, జులై 11, ప్రభాతవార్త:



జిల్లాలోని వడ్డెర కులస్తు లు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వడ్డెర సంఘం యువజన నాయకుడు, వైఎస్ఆర్ టీయూసీ నగర అధ్యక్షుడు నంద్యాల నాగరాజు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. సీఎం కడప జిల్లా పర్యటనలో భాగంగా సీఎం ను కలిసి సమస్యల గురించి వివరించడం జరిగిందన్నారు. ఎంతో కాలంగా వడ్డెర కులస్తులు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారని వారికి అందాల్సి న సంక్షేమ పథకాలు అందే విధంగా, అలాగే వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారి సంక్షే మం కోసం అన్ని విధాలుగా ఆదుకోవాలని నాగరాజు కోరారు. కడప నగర మేయ ర్ సురేష్‌బాబు, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ఆధ్వర్యంలో నాగరాజు ముఖ్యమంత్రిని కలిశారు.

## అధిక జనాభా పెరుగుదల వలన దేశ ఆర్థిక వ్యవస్థకు అవరోధం

వాల్మీకిపురం, జూలై 11 ప్రభాతవార్తః



దేశంలో అధిక జనాభా పెరుగుదల వలన దేశ ఆర్థిక వ్యవస్థకు అవరోధం కలుగుతుందని మండల వైద్యాధికారిణి మానస అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం మండలంలోని చింతపర్తి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చింతపర్తిలో ర్యాలీ, అవగాహన సదస్సును ఉద్దేశించి వైద్యాధికారిణి శ్రీవిద్య మాట్లాడుతూ అధిక జనాభా పెరుగుదల వలన దేశంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు సరిపోక ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఈవిషయాలను దష్టిలోపెట్టుకుని ప్రతి అర్హులైన దంపతులు , బిడ్డలకు బిడ్డలకు మధ్య ఎడమ పాటించాలన్నారు. అనతరం జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలు, ఇబ్బందులను ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇంద్రాణి, సుధాకర్, పూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయానికి ప్రింటర్ అందజేత

పీలేరు, జూలై 11 ప్రభాతవార్తః



స్తానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా పట్టణంలోని నాలుగవ సచివాలయంకు రూ.15వేలు విలువ చేసే ఎం200 ప్రింటర్‌ను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలుకు నిత్యం సేవలందించే సచివాలయంకు ప్రింటర్ కావడంతో సర్పంచి స్పందించి సచివాలయ సిబ్బందికి ప్రింటర్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి సమావేశ భవనంలో నాలుగవ సచివాలయ సిబ్బందికి మంగళవారం అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ఈఓ ప్రసాద్‌రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అల్లాబక్షు, వార్డుమెంబరు పరమేష్, సచివాలయ సెక్రటరీ బావాజాన్, వీఆర్వో సిల్ప, మహిళాపోలీసు షర్మిల, నవీన్ తదితరులు

## వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

బద్వేలు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :




జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏలూరులో నిర్వహించిన సభలో వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం బద్వేలు పట్టణంలోని వాలంటీర్ల అసోషియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వాలంటీర్లు శశికల, వెంకటసుబ్బయ్య, హైమావతి, ప్రసన్న, సౌజన్య, సుబ్బారెడ్డి, సుబ్బయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు, గ్రామ వాలంటీర్లు ఎంతో నిబద్ధతతో పని చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వాలంటీరు వ్యవస్థ కృషి చేస్తున్నారని, అయితే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లపైన చేసిన వ్యాఖ్యలకు తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వాలంటీర్లు కోవిడ్ సమయంలో ప్రజలను బయటికి రానివ్వకుండా వారికి అవసరమైన అన్ని రకాల సేవలను అందించడంలో ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి నెలా 1వ తారీఖున ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇస్తున్నామన్నారు. వాలంటీర్లలో దాదాపు 60 శాతం మహిళలు ఉన్నారని, ఇలాంటి వాలంటీర్లు ప్రజల సమాచారాన్ని సంఘ విద్రోహ శక్తులకు ఇస్తున్నారా అని వారు ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వాలంటీరు వ్యవస్థను దెబ్బతీయడానికే ఇలాంటి చవకబారు ఆరోపణలు చేస్తున్నారని వారు తీవ్రంగా ఖండించారు.

## సెంచురీ ప్లైవుడ్ కంపెనీలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి

### - ఎన్ఎస్‌యుఐ డిమాండ్

బద్వేలు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :



బద్వేలు నియోజకవర్గంలో ఉన్నటువంటి సెంచరీ ప్లైవుడ్ కంపెనీలో స్థానికంగా ఉన్నటువంటి 7 మండలాల విద్యార్థులకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్నారని, అటువంటి వారిని గుర్తించి సెంచరీ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎన్ఎస్‌యుఐ కడప జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, నాయకులు వెంకటేష్, బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో స్థానికంగా నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పిస్తే స్థానికంగా ఉన్న విద్యార్థులు ఎక్కడికి పోవాలని వారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, స్థానిక ప్రజా ప్రతినిధులు గమనించి స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగులకు సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. లేనిపక్షంలో అన్ని యువజన సంఘాలను కలుపుకొని ధర్నాకు దిగుతామని వారు తెలియజేశారు.

## సుగాలి తాండాను పరిశీలించిన అధికారులు

దువ్వూరు, జులై 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నీలాపురం గ్రామ పంచాయతీలో ఉన్న సుగాలి తాండాను మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, తహసీల్దార్ రమాకుమారిలు మంగళవారం పరిశీలించారు. జగనన్న సురక్షలో భాగంగా నీలాపురం గ్రామ సచివాలయం నందు సమావేశం నిర్వహించగా ఇందులో ప్రజలు సుగాలితాండా సమస్యలు వివరించారు. స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా సుగాలి తాండా ప్రజలు తమకు రోడ్డు సౌకర్యం లేదని, వర్షాకాలంలో వంక దాటాలంటే ఇబ్బందని, రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తాండాలో సరైన విద్యుత్తు సౌకర్యం లేదని, పక్కా గృహాలు కేటాయించలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కంపచెట్లను సర్పంచ్ రామయ్య తొలగిస్తాడని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఉచితంగా అందజేశారు. ఈ సమావేశంలో ఏవో నాగేంద్రబాబు, సర్పంచులు రామయ్య, రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ

గాలివీడు, జులై 11ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖాధికారి-1 నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి శనివారం వరకు ఏ రోజు ఎలాంటి మెనూ అందించాలో ప్రభుత్వం తెలియజేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందజేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతతో ఎలాంటి రాజీ పడవద్దని ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీకి తెలిపారు. అనంతరం భోజనం అమలు చేసే విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్

మీ పాదయాత్రకు మా జోహార్లు : పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, జులై 11 ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్తు నాయకుడా... నారా లోకేష్ మీరు చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చైతన్యాన్ని తెప్పించిందని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పేపరు ప్రకటన ద్వారా నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు దాటడం టిడిపి వర్గాల్లో సంతోషించదగ్గ విషయమన్నారు. తండ్రి నారా చంద్రబాబునాయుడు ఆశయ సాధన కోసం ప్రజల నాడిని తెలుసుకుంటూ రాష్ట్రంలో అనగారిన వర్గాలను, పీడిత వర్గాలను ఆదరిస్తూ విజయవంతంగా పాదయాత్రను చేపట్టడం చరిత్రలో నూతన అధ్యయనమని పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఆయన పాదయాత్ర విజయవంతం కావాలని కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామికి పొర్లుదండాలు అర్పిస్తున్నామని పంతగాని వివరించారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి



జమ్మలమడుగు, జులై 11, ప్రభాతవార్త:

విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, చదివిన కాలేజీకి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని డీవీఈవో జిల్లా అధికారి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు గండికోట చారిటబుల్ ట్రస్ట్ వారి అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీవీఈవో శ్రీనివాసులురెడ్డి, గండికోట చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వై.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మారఉ్కలు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన వారికి మా గండికోట చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహకాలు అందించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గంగాధర్‌రెడ్డి, అధ్యాపకులు ఏకో నారాయణ, రవీంద్రారెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం

– 44వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి పఠాన్ ఖాజాపీర్

కడప వైద్యవిభాగం, జులై 11, ప్రభాతవార్త:



తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్ర చేస్తున్న తెదేపా యువ నాయకులకు అభినందనలు తెలపుతున్నామని 44వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి పఠాన్ ఖాజాపీర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కుల, మత, ప్రాంత బేధం లేకుండా ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ పాదయాత్రను దిగ్విజయంగా సాగిస్తున్నారని తెలిపారు. అధికారపక్షం ఎన్ని అడ్డంకులు చేసినా ఎక్కడా సహనం కోల్పోకుండా యువగళం పాదయాత్ర సాగుతోందని తెలిపారు. మా నాయకుడు నారా లోకేష్ అనుకున్నది సాధిస్తారని పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేస్తారని ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజల పక్కన నిలబడతారని ఆయన తెలిపారు.

## వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు తగవు



వాల్మీకిపురం, జూలై 11 ప్రభాతవార్త:

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇటీవల వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఎంత మాత్రం తగవని వలంటీర్ల సంఘం నాయకులు ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మండలంలోని వలంటీర్లు ప్లకార్డులు చేతబట్టి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ సర్కిల్ నుంచి అనంతపురం- తిరుపతి జాతీయ రహదారిపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ యల్లమ్మ దేవత విగ్రహం ఊరేగింపు

పీలేరు, జూలై 11ప్రభాతవార్త:



కలికిరి గ్రామంలోని శ్రీయల్లమ్మ దేవత ఆలయ కమిటీ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి , రెడ్డివారి మధుసూధన్‌రెడ్డి, సర్పంచి ప్రతాప్‌కుమార్‌రెడ్డి , వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం పార్వేట ఉత్సవం కలిపాటు కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా సోమవారం రాత్రి రెడ్డివారి మధుసూదనరెడ్డి, రెడ్డివారి వెంకటరెడ్డిలు అధ్యక్షతన విశేష పూల అలంకరణలతో ఉన్న పుష్పపల్లకిలో అమ్మవారి విగ్రహాన్ని కోటవీధి, కొత్తపేట వీధి రోడ్డు, బ్యాంకు వీధులలో ఘనంగా భక్తులు పూల తేరును లాగుతూ ఊరేగింపు చేశారు. బాణా సంచాలతో లంకా దహన కార్యక్రమాలను నిర్వహించారు. రాగ్రి పగలు సీఐ సురేష్‌కుమార్, ఎస్సై రహీముల్లాల ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి సురేంద్రరెడ్డి, యోగేష్ రెడ్డి, వరుణ్‌కుమార్‌రెడ్డి, ఏఎస్సైలు మధుసూధనాచారి, మహబూబ్‌బాషా, మనోహర్, పోలీసు సిబ్బంది

## అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధం

డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్‌వి కృష్ణ

రాజంపేట అర్బన్, జులై 11 ప్రభాతవార్త



అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్‌వి కృష్ణ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పిపి యూనిట్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి కుటుంబ నియంత్రణ అవసరమన్నారు. పురుషులు కూడా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని కోరారు. పిపి యూనిట్ అధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరు విధిగా జనాభా నియంత్రణ పాటించాలన్నారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిహెచ్ఓ రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, స్థానిక వైద్యులు డాక్టర్ వికాస్,డాక్టర్ సౌజన్య, డాక్టర్ మస్తాని, డాక్టర్ అశోక్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు సిద్ధిరామయ్య, జయప్రకాష్, శివరాం, నీరజా తదితరులు పాల్గొన్నారు.

## మేలురకం పశుగ్రాసంతో అధిక పోషకాలు

డిడి ప్రతాప్‌రెడ్డి

చిట్వేలి, జులై 11 ప్రభాతవార్త



రైతులు పశుగ్రాస ఎంపికలో మేలు రకను ఎంచుకోవాలని, తద్వారా అధిక పోషకాలు పశువులకు, జంతువులకు అందుతాయని రాజంపేట పశువైద్య డిడి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పశుగ్రాసం వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కె.కందులవారిపల్లె గ్రామంలో పశువైద్య సహాయ సంచాలకులు ఎడి వరప్రసాద్, పశువైద్య అధికారిని డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన గడ్డి జాతి ఎంపికపై అవగాహన కార్యక్రమంలో తాను పాల్గొన్నారు. అధిక పోషకాలతో కూడిన 'హెడ్జ్ లూసర్న్' రకం గడ్డిని పెంచి పశువులకు అందిస్తున్న కందులవారిపల్లెకి చెందిన తుంగా గుండయ్యను రైతులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రైతు గుండయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేదవతి, డిఇఒ, గోపాలమిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం

– మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

జమ్మలమడుగు, జులై 11, ప్రభాతవార్త:



స్థానిక జమ్మలమడుగులోని క్యాంబెల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎస్.వెంకట సుబ్బారెడ్డికి రక్తం తక్కువగా ఉండడంతో వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావును ఫోన్ ద్వారా సంప్రదించగా వారు వెంటనే స్పందించి పెద్దముడియం మండలం జె.కొట్టాపల్లి గ్రామానికి చెందిన సగిలి నరసింహారెడ్డి అప వ్యక్తి చేత ఒ నెగెటివ్ రక్తదానం చేయించారు. బాధితులు ఛైర్మన్ లక్ష్మణ్‌రావు రక్తదాత అయిన నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## 8వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం

– మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి

బద్వేలు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అశోక్ నగర్‌లో మంగళవారం మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఆన్‌లైన్‌లో వివిధ రకాల ధృవపత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 8వ వార్డులో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సచివాలయ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో 11 రకాల ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా వాలంటీరు వ్యవస్థ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, పుత్తా శ్రీరాములు, పంగా చెన్నకృష్ణా రెడ్డి, ఆర్ఐ షేక్ ఖాజా హుస్సేన్, మేదాహళ్ళ భార్గవ్, బెస్తవేముల నగేష్‌తో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కడప పార్లమెంటు కమిటీ కార్యదర్శిగా బడుగు రామాంజనేయులు యాదవ్

కడప వైద్యవిభాగం, జులై 11, ప్రభాతవార్త:



తెదేపా కడప పార్లమెంటు కమిటీ కార్యదర్శిగా కడప నగరంలోని 17వ డివిజన్ సీఎంఆర్ పల్లి ప్రొఫెసర్ కాలనీకి చెందిన బడుగు రామాంజనేయులు యాదవ్‌ను తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అభ్యర్థన మేరకు అధిష్ఠానం నియమించింది. ఆయనకు మంగళవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబులు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కడప పార్లమెంటు కమిటీ కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు. కార్యక్రమంలో టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, నాగిరెడ్డిపల్లె భాస్కర్‌రెడ్డి, సీఎంఆర్‌పల్లి రామ్మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల్లో ఉత్సాహం కొరవడింది

వేంపల్లె, జూలై 11, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల పాటు ఇడుపులపాయకు వచ్చినా కూడా వైఎస్ఆర్ సీపీ నాయకుల్లో ఉత్సాహం అనేది లేకుండా పోయిందని టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలోని గరుగువీధి, పిరమిడ్‌నగర్, శ్రీచైతన్య ప్రాంతాల్లో ఉన్న వైకాపా, తటస్థులకు చెందిన సుమారు 50కుటుంబాలకు చెందిన యువకులు టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో టీడీపీ కార్యాలయంలో పార్టీలో చేరిన పీరా, గౌస్, మురళీకృష్ణ, కుమార్, వెంకటేష్, మౌలాలి, సిద్దయ్య, ఇస్మాయిల్, బాష, భాస్కర్, ఇబ్రహీం, సలీం, మాబాష, మణి, తదితరులకు పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ జయంతికి సీఎం జగన్ ఇడుపులపాయ ఆయా ప్రాంతాల్లో స్టాల్స్ పెట్టేవారని చెప్పారు. కానీ ఈసారి ముఖ్యమంత్రి వచ్చినా అర్జీలు ఇచ్చేందుకు స్టాల్స్ లేకుండా పోయాయని చెప్పారు. పులివెందుల ప్రాంతంలో సమృద్ధిగా నీరు ఉండి కూడా ఒక ఎకరా కూడా సీఎం వల్ల బాగు పడింది లేదన్నారు. రైతులకు క్రాప్ ఇన్సూరెన ఉస వల్ల బాగు పడింది లేదన్నారు. వైఎస్ఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని రైతు దినోత్సవం అని చెప్పుకునేందుకు జగన్ సిగ్గు పడాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి వెంటనే డిగ్రీ, ఐటీఐ చదివిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వేంపల్లెలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ నేత మహమ్మద్ దర్బార్, జయ చంద్రారెడ్డి, మైనార్టి మండల కన్వీనరు తెలంగాణ వలి, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, ఆర్.వి.రమేష్, మహమ్మద్ ఇనయతుల్లా, దక్కారమేష్, డాక్టర్ కరిముల్లా, ఇడుపులపాయ చెంద్రాయుడు, పెద్దింటి లక్ష్మణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, యంగ్‌బాయ్ ఫయాజ్, వీరభద్ర, గంగాధర్, ఈశ్వరయ్య, యుగంధర్, గోటూరు నాగభూషణం, శేషారెడ్డి, జబీబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి వినీత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభాదినోత్సవ కార్యక్రమం ర్యాలీ

పోరుమామిళ్ళ రూరల్, జులై 11ప్రభాతవార్త:



ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధి కారి వినీత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ కుమార్ రాజు మాట్లాడుతూ దేశజనాభా పెరుగు దల వలన కలిగే అనర్థా లను గ్రామాలలో ప్రజలకు తెలియజేయాలన్నా రు. దేశ జనాభాను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని, చిన్నకుటుంబం, చింతలేని కుటుంబం, వివాహ వయస్సు స్త్రీలకు 21సంవత్సరాలు, పురుషులకు 25సంవత్సరాలు ఉండాలని, శాశ్వతకుటుంబ నియంత్రణ పద్ధతులు అయిన వ్యాసక్టమీ, ట్యూబక్టమీ పద్ధతులు పాటించాలని, క్రొత్తగా పెళ్లియినదంపతులు తాత్కాలిక పద్ధతులు అయినకండోమ్‌ను వాడాలని, బిడ్డకు, బిడ్డకు మధ్య దూరం పాటించడానికి ఓ పి, ఐ యు డి, పద్ధతులు పాటించే విధంగా ప్రజలను ఆరోగ్యవిద్య ద్వారా చైతన్య పరచాలని తెలిపారు. ర్యాలీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి గ్రామ పుర వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగమణి, ఆరోగ్యవిస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు జాన్ విలియం, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, స్టాఫ్ నర్సులు వేదవతి, విజయలక్ష్మి, సునీత, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఆశా కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు కేరాఫ్ వైసీపీ ప్రభుత్వం

– ఇసుక అక్రమ వ్యాపారంలో ఎమ్మెల్యే, ఎంపీలకు వాటా

– చైతన్య యాత్రలో టీడీపీ నాయకులు ధ్వజం

సంబేపల్లె, జులై 11, ప్రభాతవార్త:



భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ మారిందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం గుట్టపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించే బస్సు యాత్రను ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు రాంప్రసాద్‌రెడ్డి, ప్రసాద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, రామాపురం మాజీ ఎంపీటీసీ మద్దిరేవుల రవికుమార్‌రెడ్డి బస్సు యాత్రలో పాల్గొన్నారు. దేవపట్ల వరకు బస్సు యాత్రలో పాల్గొని దేవపట్ల వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 14 సంవత్సరాలుగా సీఎంగా చంద్రబాబునాయుడు రాష్ట్రం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. సైకో సీఎం జగన్ బీసీ ఎస్సీ, ఎస్టీలపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ఆటలు చాలా కాలం సాగవన్నారు.. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి ప్రజలను జగల్లా పీల్చుకుతింటున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సీఎంగా చేయడమే మన అందరి లక్ష్యమన్నారు. యువ నాయకుడు రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బస్సు యాత్ర కాదు భవిష్యత్తుకు యాత్ర అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ జగన్ పాలన భూ కబ్జాలు, మద్యం గంజాయి వ్యాపారాలపై దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై పోరాడే యోధుడు నారా లోకేష్ అని ఆయనను కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడు మాట్లాడుతూ రూ.2 కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీ రామారావుదని గుర్తు చేశారు. రాయచోటి రింగ్ రోడ్డు పూర్తి కాకపోవడానికి స్థానిక ఎమ్మెల్యే కారణమన్నారు.కార్యక్రమంలో నాయకులు నారా ప్రభాకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, నూరు ఎకరాల రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, సుబ్బరాజు యాదవ్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ పథకాలు అందించడానికే జగనన్న సురక్ష

గాలివీడు, జులై 11, ప్రభాతవార్త:



అర్హతవున్న ప్రతివక్కరికి సంక్షేమ పథకాలను అందించడానికే జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మండల ప్రత్యేక అధికారి(సురక్ష) అబ్బా లోము పేర్కొన్నారు. దానిని ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని తెలిపారు. మంగళవారం మండలంలోని దిగువగొట్టివీడు గ్రామ సచివాలయం మరియు చాకిబండ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా వాలంటీర్లు ప్రతి ఇంటిని సర్వే చేసి ఎవరైతే ఏ పథకానికైనా అర్హులై ఉండి సరైన సర్టిఫికెట్లు లేక వారు లబ్ది పొందలేదో అలాంటి వారికి ఈ కార్యక్రమంలో ఉచితంగా సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది.అందులో భాగంగా దిగువగొట్టి వీడుగ్రామ సచివాలయం, చాకిబండ గ్రామ సచివాలయ పరిధిలో సుమారు 696సర్టిఫికెట్లు జారీ చేశారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి (సురక్ష ) కొం దేపోగు అబ్బాలోము, తహసీల్దార్ శ్రీరాములు నాయక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రహీం, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్ రెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, గృహసారథులు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి



కడప, జూలై 11, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సాంకేతికమైన టెక్నాలజీని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శిక్షణను పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని డిఇఓ రాఘవ రెడ్డి పేర్కొన్నారు. కడప నగర శివారులోని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో 303మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలోవిద్యను అభ్య సిస్తున్న ప్రతీ పేద విద్యార్థికి డిజిటల్ విద్యను అందించాలనే ధృఢ లక్ష్యంతో స్మార్ట్ టివిలు, ఐఎఫ్‌పిఎస్‌లు వంటి వనరులను ఉపయోగించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఉపాద్యాలు ఈ శిక్షణా రిసోర్స్ పర్సన్లు చెప్పిన వివిధ రకాల అంశాలను, ఆకలింపు చేసుకొని వాటిని తరగతి గదిలో అమలు చేసి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కే. నారాయణ ఎంఇఓ-1 కడప, పర్యవేక్షణ ఆఫీసర్ వి. రమణ మూర్తి, సంయుక్త కోఆర్డినేటర్లు సి. రమణ మూర్తి, కే. ఇమామ్ ఖాసీం, కళాశాల సాంకేతిక నిపుణులు డాక్టర్ వి. వెంకట రమణ, శిక్షణ ఇచ్చే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదలను అరికట్టాలి

దువ్వూరు, జులై 11, ప్రభాతవార్త:



దేశంలో రోజు రోజుకు జనాభా పెరుగుతోందని ప్రస్తుతం చైనా జనాభా కంటే భారతదేశ జనాభా 1వ స్థానంలో ఉందని అందువల్ల జనాభా పెరుగుదల అరికట్టాలని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.సమీరా, సురేష్‌బాబులు అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో చైనా మొదటి స్థానంలో ఉండగా దాన్ని అధిగమించి ఇండియా మొదటి స్థానానికి వచ్చిందన్నారు. దీంతో పలు ఇబ్బందులు, అనార్థలు పెరిగే అవకాశం ఉందని బాధ్యత గల ప్రతి పౌరుడు దీనికి కళ్లెం వేయాలన్నారు. కుటుంబ నియంత్రణను అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. చింతకుంట వైద్యాధికారి వికసిత, వైద్యసిబ్బంది మురళీధర్, శాంతికుమారి, మేరీ సువర్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష

– వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, జులై 11, ప్రభాతవార్త:



ప్రజల సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమము యొక్క ముఖ్య లక్ష్యము అని వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గాలివీడు గ్రామంలోని రెండవ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదు భూషణ్ రెడ్డి గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ ల ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ యదు భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పౌర సేవలు సంతృప్తి స్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని అధికార యంత్రాంగం గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. సర్పంచ్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సర్వీసుల పై అవగాహన కల్పించి వివరించడం జరిగిందన్నారు. పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఇంకా ఎవరైనా అర్హులకు ఏదైనా సంక్షేమ పథకం అందకపోతే తక్షణం వారికి అందించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దైవా ధీనం, ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి, ఈఓపిఆర్డీ శేఖర్ నాయక్ ,జే. ఏ.సి.కన్వీనర్ ఖాదర్ మొహియుద్దీన్, ఏవో జాబీర్ అహమ్మద్ ,పలువురు ప్రజాప్రతినిధులు ,సచివాలయం కన్వీనర్లు,పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, రాధిక రెడ్డి, ,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు

పులివెందుల రూరల్, జూలై 11, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం అర్బన్ సీఐ రాజు, పోలీసు సిబ్బంది మ్యాప్‌ను పరిశీలించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారం, పాడా నిధులతో సుమారు 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

## అధిక జనాభా అనర్థం

చిన్నమండెం, జులై 11ప్రభాతవార్త:



అధిక జనాభా అనర్థాలకు గురిచేస్తుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరసింహులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధిక జనాభా వలన పేదరికం, నిరుద్యోగ సమస్య, వివక్ష, వనరుల కొరత తదితర సమస్యలు, అలాగే భావిభారత అభివృద్ధికి అడ్డంకులుగా ఉంటుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బావిభారత పౌరులని గ్రామాలలో ప్రజలకు అధిక జనాభా వలన కలిగే అనర్థాలను వివరించాలని తెలిపారు. ఈ విషయంపై జరిగిన వ్యాసరచన పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, రామరాజు, శివ, చంద్రసేన్, శారద, ప్రియాకం తదితరులు పాల్గొన్నారు.

